


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :162 | శనివారం 14 జూన్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 | ఫోన్ : 9441877695



చదరంగం పోటీల విజేతలకు బహుమతులు

4లో

## రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు - ఎమ్మెల్సీ కవిత



2లో

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రియాక్ట్ అయిన కవిత.. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ కేటీఆర్‌కు మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని పేర్కొన్నారు.

కాగా, గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెలు కేటీఆర్, కవిత మధ్య కోల్డ్ వార్ నడుస్తోన్న విషయం తెలిసిందే. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపాయి.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు






## త్వరలోనే నోటిఫికేషన్ విడుదల


- లోకల్ బాడీ ఎన్నికలకు రంగం సిద్ధం
- కాంగ్రెస్ విజయమే లక్ష్యం అని మంత్రి సీతక్క పిలుపు
- సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అంతర్గత విభేదాలు మరిచి సమిష్టిగా పని చేయండి
- లోకల్ బాడీ ఎన్నికల నోటిఫికేషన్కు ప్రభుత్వ స్పీడ్ అప్
- స్థానిక సంస్థల ఎన్నికల హింట్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

2లో

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**సర్కార్ స్పీడప్,పదే పదే మంత్రుల ప్రస్తావన**

ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది.



# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు
- 16న విచారణకు రావాలని ఏసీబీ ఆదేశం
- జనవరి10న తొలిసారి విచారణకు వెళ్లిన కేటీఆర్
- అదే నెల 7న ఈ కేసులో ఈడీ విచారణకు హాజరు
- గత నెల 28న ఏసీబీ నోటీసులు..

ఫార్ములా-ఈ కారు రేసులో ఏ1 గా మాజీ మంత్రి

2లో

# లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా..?

- నోటుకు ఓటు కేసు ఎదుర్కొన్న రేవంత్ రెడ్డి సిద్ధమా?
- కాంగ్రెస్ కుట్రలు ప్రజలను మోసం చేయలేవు
- ఫార్ములా ఈ నిధులపై కాంగ్రెస్ మాయాచిక్కులు
- గతంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డవాడే ఇప్పుడు సీఎం?
- ఏసీబీ విచారణకు పూర్తిగా సహకరిస్తా : చట్టాన్ని గౌరవిస్తున్నా
- పూటకో వేషం వేస్తున్న సీఎం ప్రజల దృష్టి మళ్లించలేడు
- రేవంత్ కేసు పెండింగ్‌లోనే.. దాన్ని మొదట విచారించండి
- ఏసీబీ నోటీసులపై కేటీఆర్ కౌంటర్

02

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం ఏసీబీ అధికారులు జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని వ్యక్తి ముఖ్యమంత్రి గా ఉన్నాడు. ప్రజల దృష్టిని మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు. రోజుకో కుట్ర చేస్తున్నాడు. ఈ చిల్లర చేష్టలు, పనికిరాని డ్రామాలతో పోరాటాలను ఆపలేవు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం తాము చివరి వరకూ పోరాడుతాం. ఈ విషయం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి అని అన్నారు .

## నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్ ను కలిసిన టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి



**హైదరాబాద్ బ్యూరో,13 జూన్ (కెరటం న్యూస్):** ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గా మరియు రెవెన్యూ సెక్రటరీ మరియు సిసిఎల్ఏ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నవీన్ మిట్టల్ ను, లోకేష్ కుమార్ ను టీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి శుక్రవారం వారి ఛాంబర్ లో కలిసి పుష్ప గుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి వెంట టీజీఈ జేఏసీ కో చైర్మన్ కే.రామకృష్ణ, టిజీటీఏ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పాక ఉన్నారు.

## తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్

### : మంత్రి శ్రీధర్ బాబు



2లో

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ – 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పురోగతి భాగస్వామ్యం అయ్యేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను మంత్రి కోరారు.

## కొమ్మినేనికి బిగ్ రిలీఫ్..



2లో

## లక్కీగా సీట్ బెల్ట్ ఓపెన్ అయింది.. మృత్యుంజయుడు రమేష్ విశ్వాస్



2లో



2లో

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి

### : సీఎం రేవంత్

- విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం: సీఎం రేవంత్
- 20 మందికి పైగా పిల్లలున్న చోట్ల 571 కొత్త పాఠశాలలు
- విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం
- ఉపాధ్యాయులకు ట్రైనింగ్, విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై సీఎం దృష్టి
- హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలలో కొత్త పాఠశాలల ఏర్పాటుకు సూచనలు డే స్కాలర్స్‌కు కూడా గురుకులాల మాదిరిగా సదుపాయాల కల్పనపై పరిశీలన
- కౌన్సిలింగ్ ద్వారా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంచాలి: సీఎం సూచన

02

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జూన్ 13న విద్యాశాఖ అధికారులతో రివ్యూ చేసిన సీఎం రేవంత్.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంపే తమ లక్ష్యమనన్నారు.నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు,ఉపాధ్యాయులకు ట్రైనింగ్, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చైనా వెనుకాడొద్దు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలు ప్రారంభిస్తున్నాం.విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు విద్యా వ్యవస్థను మార్చు చేయాలి. హై స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్ లో తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుంది.

## తెలంగాణను అప్పులలో ముంచిన కేసీఆర్



2లో

- కేంద్రం ఉగ్రవాదులతో కాల్పుల విరమణ చేసుకుంది.. మావోయిస్టులతో చర్చలకు వస్తలేదు..
- కేసీఆర్ కాళేశ్వరంతో రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోలేక కుంగిపోతోంది
- ఎడ్ల గురువా రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కూనంనేని

## బెదిరింపు కాల్స్ నాకు వస్తే పట్టించుకోరా..?



2లో

- మేయర్ కి వస్తే తక్షణమే నిందితుడిని అరెస్ట్ చేశారు..
- పోలీసులపై మండిపడిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్..

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులిచ్చింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16 న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఈ కేసులో ఇదివరకే ఓసారి ఆయన విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

జనవరి 9వ తేదీన సుమారు ఆరున్నర గంటలపాటు కేటీఆర్‌ను ఏసీబీ విచారించింది. ఆపై ఈ ఏడాది మే 28వ తేదీన మరోసారి నోటీసులు ఇచ్చింది. అయితే అమెరికా పర్యటన నేపథ్యంలో ఆయన విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు తెలియజేశారు. దీంతో మరోసారి ఇవాళ మూడోసారి నోటీసులు జారీ చేసింది. సోమవారం ఉదయం 10గం. విచారణకు రావాలని ఏసీబీ తన నోటీసుల్లో స్పష్టం చేసింది.

ఫార్ములా ఈ కారు రేసు కేసులో.. కిందటి ఏడాది డిసెంబర్ 29వ తేదీన ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. జనవరి మొదట్లో విచారణకు హాజరయ్యే క్రమంలో అధికారులు అనుమతించకపోవడంతో వెనక్కి వచ్చేశారు. ఆ సమయంలో ఆయన రాతపూర్వక వివరణ ఇచ్చారు. తిరిగి.. 9వ తేదీ విచారణకు హాజరై ఏసీబీ ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

# లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా..?

మొదటి పేజీ తరువాయి

ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన రూ.44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు.

చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కోవడానికి నేను సిద్ధం. రేవంత్ రెడ్డి సిద్ధమా?' అని కేటీఆర్ సంచలన సవాల్ చేశారు.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

# బొమ్మలు చూపెట్టి వెళ్లిపోయే ప్రభుత్వం కాదు..



**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా గత ప్రభుత్వం అమలు చేశామని చెప్పుకుంటున్న కార్యక్రమాలు వేటిని పక్కన పెట్టకుండా అదనంగా కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో దొరవారు చేసిన అప్పులకు అసలు వడ్డీ కలిపి ప్రతి నెల రూ.6500 కోట్లు కడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నలుగురు వ్యక్తులు తమ స్వార్థం కోసం ధరణిని తీసుకువచ్చారు. దీంతో ప్రజలను హింసపెట్టారు. కానీ మేమొచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేశామని దాని స్థానంలో అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు. మీ గ్రామానికే రెవెన్యూ అధికారులు వచ్చి భూసమస్యలు పరిష్కరిస్తారని.. ఏ ఒక్కరూ కూడా ఆలి మెడలో తాళి అమ్ముకుని కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుడా భూభారతి చట్టాన్ని తెచ్చుకున్నామన్నారు.

**బొమ్మలు చూపెట్టి వెళ్లిపోయే ప్రభుత్వం కాదు:**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం మాదిరిగా బొమ్మలు చూపించి వెళ్లిపోయే ప్రభుత్వం మాది కాదని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే మూడేళ్లలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని, పేదల కోరికను నెరవేర్చాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఎవరికైనా ఇందిరమ్మ ఇళ్లు రాకపోతే కంగారుపడవద్దని సూచించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకరమైన ప్రేమ, అభిమానం చూపించారో రాబోయే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక నాయకులు, అభిమానులు, ప్రజలు అదే రకమైన ప్రమాభిమానాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు.

# కొమ్మినేనికి బిగ్ రిలీఫ్..



**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు కు బిగ్ రిలీఫ్ లభించింది. సాక్షి చానెల్‌లో అమరావతి రైతులు, మహిళలపై కించపర్చేలా డిబేట్ నిర్వహించడంతో పాటు అసభ్యకర ప్రశ్నలు వేయడంపై కొమ్మినేనిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఆయన తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. ఈ పిటిషన్‌పై తాజాగా విచారించిన ధర్మాసనం.. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశించింది. మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించింది. కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలను ట్రయల్ కోర్టు చూసుకుంటుందని సుప్రీంకోర్టు తెలిపింది.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి: సీఎం రేవంత్



**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** విద్యావ్యవస్థలో మార్పులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జూన్ 13న విద్యాశాఖ అధికారులతో రివ్యూ చేసిన సీఎం రేవంత్.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంపే తమ లక్ష్యమనన్నారు.నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు ట్రైనింగ్, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చైనా వెనుకాడొద్దు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలు ప్రారంభిస్తున్నాం.విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు విద్యా వ్యవస్థను మార్పు చేయాలి. హై స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్ లో తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుంది.

విద్యాశాఖ,పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ,మున్సిపల్ లే అవుట్ లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో స్కూళ్లు ఏర్పాటు చేయాలి. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు అందిస్తుండటంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గుచూపుతున్నారు. డే స్కాలర్స్ కు క ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యాయనం చేయాలి.పిల్లలకు కుటుంబం,సమాజం పట్ల బాధ్యయతను తెలియజేసేలా కౌన్సిలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా ధృడంగా తయారవడంతో పాటు బాధ్యతగల పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.

# లక్కీగా సీట్ బెల్ట్ ఓపెన్ అయింది.. మృత్యుంజయుడు రమేష్ విశ్వాస్



**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** అహ్మదాబాద్ విమానం ప్రమాదం నుంచి బయటపడిన ఒకేఒక్కడు రమేష్ విశ్వాస్ కుమార్ బెడ్‌పై చికిత్స పొందుతూ మీడియాతో మాట్లాడారు. తాను ఎలా బతికానో తనకే తెలియదని అన్నాడు. అంత పెద్ద భీకర పేలుడు ధాటికి అసలు బతుకుతానని కలలో కూడా ఊహించలేదని తెలిపాడు. నిజంగా ఇది అశ్చర్యంగా ఉందన్నాడు. ప్రమాద సమయంలో సీట్ బెల్ట్ తీయడానికి ప్రయత్నించానని.. అదృష్టవశాత్తు కరెక్ట్ టైమ్‌లో సీట్ బెల్ట్ బెల్ట్ ఓపెన్ అవ్వడం వల్లే ప్రమాదం నుంచి బయటపడ్డానని చెప్పుకొచ్చాడు. తన ముందు ఉన్నోళ్లంతా కళ్లెదుటే చనిపోయారని పేర్కొన్నాడు. టేకాఫ్ అయన అర నిమిషంలోనే అంతా.. అయిపోయిందని అన్నాడు. ప్రధాని నరేంద్ర మోడీ తనను పరామర్శించారని.. ఆరోగ్యం ఎలా ఉందని అడిగారని రమేష్ విశ్వాస్ కుమార్ మీడియాకు తెలిపారు.

# తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ : మంత్రి శ్రీధర్ బాబు




**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం దేశంలో ఇతర రాష్ట్రాలకు సంక్షేమం, అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ హోటల్ లో 'ఇంటర్నేషనల్ బిజినెస్ కొలాబరేషన్(ఐబీసీ)' ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ లీడర్స్ సమ్మిట్ %–% 2025'ను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర పురోగతి భాగస్వామ్యం అయ్యేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పలు దేశాల ప్రతినిధులను మంత్రి కోరారు. మొదట్లో చాలా మంది తెలంగాణ ఏర్పాటు అసాధ్యమన్నారు. కానీ.. ఆనతి కాలంలోనే తెలంగాణ అన్ స్టాపబుల్ అనే స్థాయికి ఎదిగిందని చెప్పారు.

రాష్ట్ర జీడీపీ రూ.16.12 లక్షల కోట్లకు చేరిందని, 10.1 శాతం వృద్ధి రేటుతో దేశ సగటు (9.9శాతం)ను దాటేసిందని చెప్పుకొచ్చారు. తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు. ఇది దేశ సగటు కంటే 1.8 రెట్లు ఎక్కువ అని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సేకరించామని, గత 14 నెలల్లో లైఫ్ సైన్సెస్ లో రూ. 40వేల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. అంతే కాకుండా 2 లక్షల ఉద్యోగాలు సృష్టించామని పేర్కొన్నారు. రాష్ట్ర జీడీపీలో సేవల రంగం వాటా 66.3 శాతం. దేశంలో ఇది 55 శాతంగా ఉంది. ఇవి అంకెలు కాదు... తెలంగాణ పురోగతికి నిదర్శనాలు' అని మంత్రి వివరించారు. ప్రతి భాగస్వామ్యం ఒక లావాదేవీ కాదు... అది ఒక మార్పు.

అందుకే అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తెలంగాణ పురోగతిని మరో అడుగు ముందుకు తీసుకెళ్లాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఆగ్రో ఇన్నోవేషన్, ఏఐ గవర్నెన్స్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, డిజిటల్ ఫార్మింగ్, ఫ్యూచర్%–%రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, క్లీన్ ఎనర్జీ తదితర అంశాల్లో ప్రపంచ దేశాలతో పని చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మిగిలిన రాష్ట్రాలు ట్రెండ్‌ను అనుసరిస్తే, తెలంగాణ దాన్ని సృష్టిస్తుందని, అందుకే కేవలం ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు మాత్రమే రావొద్దు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు కలిసి రండి' అని పిలుపునిచ్చారు. 'బ్రెజిల్, జర్మనీ, రష్యా, కామెరూన్, మాల్టా, యూకే, బల్గరేయా, బెల్జియం, యూఏఈ, దుబాయి తదితర 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామమని, ఇది ఒక సదస్సుగా మిగిలిపోకుండా వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలని మంత్రి కోరారు.

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహకాలను మీ దేశంలోని పారిశ్రామికవేత్తలకు వివరించండి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ డిప్లోమేటిక్ రిలేషన్స్(ఐవోడీఆర్) మాల్టా గవర్నర్ లిల్లో మత్రా, కార్యదర్శి మార్సెల్లో పట్టి, బెల్జియం ఎంపీ ఇవాన్ పెట్రోవ్, జర్మనీ డిప్లోమాట్ డానియల్ జెర్బిన్, అర్జెంటీనా ఎంపీ క్లాడియో సింగోలనీ, ఐబీసీ ఛైర్మన్ సాల్మన్ గట్టు, డైరెక్టర్ గ్లోరియా సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను అప్పులలో ముంచిన కేసీఆర్

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు కూనంనేని సాంబశివరావు.ని ఆరోపించారు. అలాగే, ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతున్నాం.. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ఫెయిల్ అయింది.. మాజీ ముఖ్యమంత్రి ప్రమాదంలో మరణించడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోంది.. బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు అని కూనంనేని సూచించారు.

శుక్రవారం సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్ట్‌ల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు కూనంనేని సాంబశివరావు.

బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్థాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు కూనంనేని సాంబశివరావు.

విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేంద్రప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

# బెదిరింపు కాల్స్ నాకు వస్తే పట్టించుకోరా..?

**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ పోలీసులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐకి రాసిన లేఖలో ఇలా రాసుకొచ్చారు.. బెదిరింపు కాల్ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయ లక్ష్మీకి వస్తే ఇమీడియట్ గా ఆ ఫోన్ చేసిన వ్యక్తికి అరెస్టు చేస్తారు.. కానీ, ఒక్క సిట్టింగ్ ఎమ్మెల్యేకి బక్రీదు పండగ కంటే ముందు నుంచి ఇప్పటి వరకు వందల ఫోన్ కాల్స్.. వేరే వేరే నంబర్ల నుంచి బెదిరింపు కాల్ వస్తే మాత్రం ఒక్క ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ఆలోచన చేస్తున్న పోలీస్ అధికారులు అని మండిపడ్డారు.

అయితే, పార్టీ మారి కాంగ్రెస్ లోకి వచ్చిన మేయర్ గద్వాల విజయలక్ష్మీకి ఎవరన్నా ఫోన్ చేస్తే బెదిరిస్తే ఆయనకి అరెస్టు చేస్తారు.. మాకు ఫోన్ చేసి బెదిరిస్తున్న ఆ వ్యక్తికి అరెస్టు చేయరా అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. ఇలా చేయడం దేని సంకేతం.. అంటే, నేను బిజెపిలో ఉన్నందు కేనా ఈ చిన్నచూపు చూస్తున్నారు పోలీసు అధికారులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల కోటి రూపాయలు పెట్టి పోలీస్ కమాండ్ కంట్రోల్ కట్టారు కదా.. అది టైం పాస్ గురించి కట్టారా అని మండిపడ్డారు.

# రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు - ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉన్నారంటూ కేటీఆర్ ఇన్ డైరెక్ట్‌గా కవితకు కౌంటర్ ఇచ్చారు. పార్టీలో కేసీఆర్ మాత్రమే తనకు నాయకుడిని కవిత.. ఎవరైనా సరే పార్టీ విషయాలను అంతర్గంగా చర్చించాలని కేటీఆర్ పరస్పరం కామెంట్లు చేసుకున్నారు. దీంతో అన్నాచెల్లెలకు చెడిందని.. త్వరలోనే కవిత బీఆర్ఎస్ నుంచి బయటికొచ్చి సొంత దుకాణం పెడుతుందంటూ పొలిటికల్ సర్కిల్స్ లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.

కానీ గత కొద్ది రోజులుగా కవిత సెలెంట్ అయ్యారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణకు హాజరైన రోజు ఆమె ఎర్రవెల్లి ఫామ్ హౌస్?కు వెళ్లి తండ్రికి మద్దతుగా నిలిచారు. తాజాగా కేటీఆర్‌కు ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని కవిత తీవ్రంగా ఖండించడంతో.. అన్నాచెల్లెల మధ్య ఇప్పటికైతే కోల్డ్ వార్ ఖతమైనట్లే కనిపిస్తోంది.

# కేసీఆర్‌ను విచారణకు ఎందుకు పిలవకూడదు..




**న్యూస్ డెస్క్,13 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు , ఆయన కుమారుడు కేటీఆర్ పై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం కామెంట్స్ చేశారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ తెలంగాణ జాతి పిత కాదని, కేసీఆర్‌ని విచారణకు ఎందుకు పిలవకూడదని ప్రశ్నించారు. నీతి మంతులు అయితే విచారణ ఎదుర్కోవాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో సారి పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఆయన ఇల్లు ముట్టడిస్తామని గజ్జల కాంతం అన్నారు.

**అవినీతి జరిగిందని తెలిసే విచారణకు..**

రాష్ట్ర ముఖ్యంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే కాళేశ్వరంపై విచారణ చేయిస్తామని మాట ఇచ్చారని, పీసీసీ చీఫ్‌గా ఉన్నపుడే రేవంత్ రెడ్డి కాళేశ్వర ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయట పెట్టారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి భరింలేకనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. అధికారులు, చీఫ్ ఇంజనీర్లను విచారణ చేసిన తర్వాతే అవినీతి జరిగిందని కమిటీ నిర్ధారించి కేసీఆర్‌ను విచారణకు పిలిచిందన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్ట్ మీ అబ్బా జాగీరా..**

కాళేశ్వరం ప్రాజెక్ట్ మీ అబ్బా జాగీరా.. అని గజ్జల కాంతం ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్ట్ కాళేశ్వరమని.. ప్రాజెక్టులో అవినీతి జరిగిందని అధికారులు చెబుతున్నారని.. దీనిపై బీఆర్ఎస్ నాయకులు నీతి పరుల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకొని కేసీఆర్ ఫ్యామిలీ అవినీతి చేశారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ చుట్టూ పక్కల 30 వేల ఎకరాల భూములు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత బినామీల పేర్లపై ఉన్నాయని గజ్జల కాంతం ఆరోపించారు.

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన టీజీఓ నేతలు



**ఖమ్మం కలెక్టరేట్,13 జూన్ (కెరటం న్యూస్):** శుక్రవారం ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకముగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాము జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని కోరినారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి పూల మొక్కతో జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో టీజీఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సూరంపల్లి రాంబాబు డాక్టర్ శ్రీనివాస్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో నిబంధనలు సడలించాలి బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**కూసుమంచి,13 జూన్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నిబంధనలు దారుణంగా ఉన్నాయి. అత్యంత పేదలకు ఇళ్ళు మంజూరు అని చెప్పిన ప్రభుత్వం నిబంధనలు లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నవి బేస్ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత డబ్బులు చెల్లింపు, అదేవిధంగా గోడల నిర్మాణం తరువాత డబ్బులు చెల్లింపు అదేవిధంగా స్లాబ్ పూర్తి ఐన తర్వాత డబ్బులు చెల్లింపు అనే నిబంధనలు లబ్ధిదారుల పాలిట శాపంగా మారాయి. కొంత నిర్మాణం పూర్తి చేసిన తర్వాత డబ్బులు చెల్లింపు నిబంధన లబ్ధిదారులను అవమాన పరచటమే అవుతుంది. అత్యంత పేదలకు మొదట బేస్మెంట్ నిర్మాణం చేపట్టడం తలకు మించిన భారం అవుతుంది. కావున ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు మార్పు చేసి , లబ్ధిదారులు మొదట ఇళ్ల నిర్మాణాలు కు ముగ్గు పోసిన వెంటనే మొదట విడతా డబ్బులు జమ చేయాలని కోరుచున్నాము. దీనివలన పేదలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. అదేవిదంగా ఇందిరమ్మ ఇళ్లు కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుచున్నాము. స్థానిక నాయకుల ప్రమేయము, రాజకీయ జోక్యం లేకుండా అసలు ఐన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వం చిత్త శుద్ధి నిరూపించుకోవాలి. లేకపోతె లబ్ధిదారుల తరపున భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అని తెలియజేస్తున్నాం.

## ఎల్ హెచ్ పీఎస్ ఆధ్వర్యంలో నేడు మదన్ లాల్ సంస్మరణ సభ




**ఖమ్మం టౌన్,13 జూన్ (కెరటం న్యూస్):** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంస్మరణ సభను జెడ్పీ కాన్ఫరెన్స్ హాల్ లో నేడు శనివారం ఉదయం 10.గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యావంతుడిగా సర్పంచ్ స్థాయి నుంచి క్రమక్రమంగా వైరా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన మదన్ లాల్ సేవలు మరువలేనివని అన్నారు. బంజార జాతికి అందించిన సేవలు మరువలేనవని, అలాంటి నాయకులను గుర్తు చేసుకుంటూ.. సంస్మరణ సభలు నిర్వహించుకోవడం వారికి అందించే నిజమైన నివాళి అన్ని భద్రు నాయక్ పేర్కొన్నారు.ఎల్ హెచ్ పీఎస్, వీరనారీమణు ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా హాజరై నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.

## సరస్వతమ్మకు ఎంపీ వద్దిరాజు పరామర్శ



**హైదరాబాద్ బ్యూరో,13 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంకు చెందిన సుంకర సరస్వతమ్మను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని చిరంజీవి తల్లి సరస్వతమ్మ మోకాలు శస్త్రచికిత్స చేయించుకుని కిమ్స్ ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఎంపీ వద్దిరాజు శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి సరస్వతమ్మను పరామర్శించి, అందుతున్న వైద్య సేవల గురించి చిరంజీవిని అడిగి తెలుసుకుని, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

## 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దాసరి పూర్ణ



**ఖమ్మం టౌన్,13 జూన్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థా గత ఎన్నికల్లో భాగంగా ఖమ్మం నగరంలోని 25వ డివిజన్ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కల్వకుంట్ల గోపాల్ గారి నేతృత్వంలో 25వ డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డ దాసరి పూర్ణాన్ని అభినందనలు చెప్పి కలవకుంట్ల గోపాల్ సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, ఇందిరా లక్ష్మి గార్ల ఆశీస్సులతో 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన దాసరి పూర్ణ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ మీద బాధ్యత మరింత పెరిగిందని ఉందా తనంతో పార్టీ పట్ల గౌరవంగా ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని ఈరోజు మిమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అందరికీ మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరినారు. డివిజన్ అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రముఖుల అందరికీ మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపినారు.ఏకగ్రీవంగా డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి పూర్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలిపినారు. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ మీకు సేవ చేసుకుంటా అని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ ఇన్చార్జిగా విచ్చేసిన కల్వకుంట్ల గోపాల్ గారికి శాలువాతో సత్కరించారు. డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసరి పూర్ణాన్ని నాయకులు కార్యకర్తలు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు ఓం నమశ్శివాయ, తుమ్మూరు రామిరెడ్డి, గొర్ల రాంరెడ్డి,నాగిశెట్టి రాధాకృష్ణ, రాకొండే కృష్ణ, అనిశెట్టి గిరి, బండారు శ్రీనివాసరావు, మార్కపుడి నాగభూషణం, గార్ల వెంకన్న,పంది నరేష్, బొడ్డు మధు, గట్టి కొండ గురుమూర్తి, ఎస్కే ఖాజా, ఎండి జానీ , నోముల శ్రీను, ఉదయ్, డివిజన్ మహిళలు కంబాల అచ్యుత ప్రసాద్, పందిబ్యుల, పంది ఉమా, ఎస్కే సైదాబీ, ముంతాజ్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## టి యు సి ఐ రాష్ట్ర మహాసభల ను జయప్రదం చేయండి

**ఖమ్మం టౌన్,13 జూన్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ జూన్ 21 22 తేదీ లో నిజామబాద్ జిల్లాలో జరుగుతున్నాయని ఈ సభలను జయప్రదం చేయాలని కె సూర్యం కోరారు,ఈరోజు రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 21న భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నది ఈ బహిరంగ సభలో టీయూసీఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సభల్లో ముఖ్యంగా దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేసే విధానాల వ్యతిరేకంగా పోరాడాలని ఈ మాసభల్లో ప్రధానంగా దేశంలో కార్మిక వర్గం ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందని ఈ సభలకు తెలంగాణలో సింగరేణి, బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని వారు వివరించారు, టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అన్వేష్ మాట్లాడుతూ దేశంలో సంఘటిత అసంఘటిత రంగం హక్కులను హరించకపోతున్న తరుణంలో ఈ మహాసభలు జరుగుతున్నాయని వారి తరఫున టి యు సి ఐ పోరాడుతుందని కనీస వేతనాల చెల్లింపు చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించవలసిన ప్రభుత్వాలు 12 సంవత్సరాలు నుంచి కనీస వేతనాలను జీవోలను విడుదల చేయకపోవడం దారుణమైన విషయమని వారు ఆరోపించారు. కనీస పెన్షన్ 9000 రూపాయలు నిర్ణయించాలని, జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు కోరారు జులై 22న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ ప్రతినిధుల మహాసభను ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ ఆహ్వానసంగా అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రారంభిస్తారని వారు తెలిపారు. కావున జూన్ 21 22 తేదీల్లో నిజామాబాదులో జరిగే రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాలు పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ ప్రెస్ మీట్ లో టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య, రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి, ఆవుల అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, సి వై పుల్లయ్య, జిల్లా నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కంకణాలు శ్రీనివాస్, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సుందరయ్య నగర్ పార్కులో సమస్యలను పరిష్కరించాలి



**ఖమ్మం త్రీ టౌన్,13 జూన్ (కెరటం న్యూస్):** సుందరయ్య నగర్ పార్కులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. పార్కుని అభివృద్ధి చేయాలి పార్కులో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు ఉదయం 6 గంటలకి పార్కులో ఉన్న వాకర్స్ మొత్తం కూడా 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి గారికి ఫోన్ చేసి పార్కుకి పిలిపించి పార్కులో ఉన్న సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ సుందరయ్య నగర్ పార్కులో వాకింగ్ చేసే ట్రాక్ పై ఉన్న మట్టి మొత్తం కూడా వర్షాలకు కొట్టుకొని పోయి రాళ్లు తేలినాయి వాకింగ్ చేసే ట్రాక్ పై మట్టి తోలించి ఇరువైపులా రాళ్లతోటి మట్టి జారి పోకుండా అటు సైడ్ ఇటు సైడ్ రాళ్లతో నిర్మాణాన్ని చేపట్టాలని అలాగే పార్కులోని మంచినీటి సౌకర్యం మరియు మూత్రశాలలు కూడా ఏర్పాటు చేయాలని అంతేకాకుండా పార్కులో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే సుమారు మూడు నాలుగు డివిజన్ల చదువుకునే పిల్లలు గ్రంథాలయంలో చదువుకోవడానికి వీలుంటుందని అందుకని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని పార్కులో వ్యాయామం చేసే పరికరాలు కొన్ని ఖరాబ్ అయినాయి వాటిని కూడా రిపేరు చేయాలని ఆయన కోరారు. అలాగే సుందరయ్య నగర్ లో ప్రభుత్వమే సుందరయ్య పార్క్ లో సుందరయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వాకర్స్ మొత్తం కూడా 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి గారికి వివరించగా యర్రా గోపి స్పందించి మాట్లాడుతూ త్వరలో నెక్స్ట్ బడ్జెట్ లో పార్కుకి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించేటట్లు కృషి చేస్తానని పార్కులో గ్రంథాల ఏర్పాటుకు కృషి చేస్తానని అలాగే వాకింగ్ ట్రాక్ మట్టి పోయిస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్, డాక్టర్ వెంకటేశ్వరరావు, కొప్పు రమేష్, హెచ్ బుజ్జి, నాగేందర్, నాగ, తదితరులు పాల్గొన్నారు.

## కొమరమ్మకు ఎంపీ వద్దిరాజు పరామర్శ



**హైదరాబాద్ బ్యూరో,13 జూన్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన చిరకాల అభిమాని ఉపేందర్ తల్లి కొమరమ్మను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. మహబూబాబాద్ పట్టణంలోని హనుమాన్ బజార్ నివాసి, ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని ఉపేందర్ తల్లి కొమరమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చేరారు. సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఆస్పత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి ఉపేందర్ ను అడిగి తెలుసుకున్నారు. కొమరమ్మ త్వరితగతిన కోలుకునే విధంగా మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు వైద్యులను కోరారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో,13 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.



# జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

## సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ..
## ఇంటర్ విద్యాశాఖ అధికారులు
## టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి



**ఖమ్మం టౌన్,13 జూన్ (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు శుక్రవారం సర్క్యులర్ ను జారీ చేశారు. తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్క్యులర్ కాపీలను పంపించారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్క్యులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు రాయితీని పొందాలని టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

# చదరంగం పోటీల విజేతలకు బహుమతులు



**ఖమ్మం టౌన్,13 జూన్ (కెరటం న్యూస్):** ఈనాడు ఛాంపియన్స్ వారు నీటిపారుదల శాఖ ఉద్యోగులకు నిర్వహించిన చదరంగం పోటీల్లో పాల్గొన్న ఉద్యోగులను అభినందిస్తూ విజేతలకు బహుమతులు అందజేసిన నీటిపారుదల శాఖ సీ.ఇ రమేష్ డి.సి. ఇ నరసింహారావు, ఎస్. ఇ వెంకటేశ్వర్లు, ఈ పోటీలో టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ కొణిదల శ్రీనివాస్ సూపర్నెంట్ మూర్తి, కల్లూరు యూనిట్ సెక్రెటరీ అయినా శ్రీ విజయ కుమార్ గారు మరియు టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా సెక్రెటరీ నరేష్ ఉద్యోగులు రాజ్ కుమార్, గోపయ్య, లెనిన్, రామకృష్ణ, జానకిరామ్, వనం శ్రీనివాస్, కుమార్, జి శ్రీనివాస్, ఎస్ నవీన్ కుమార్, బి నవీన్, వెంకట శాస్త్రి, రాము, రామకృష్ణ, అన్వర్, హరి



ప్రసాద్, వీణ కుమారి, శోభారాణి, ప్రీతి, మాధవి, వినీషా రెడ్డి, ఉద్యోగులు ఈ పోటీలలో పాల్గొన్నారు ఈ పోటీలలోని విజేతలుగా ప్రథమ బహుమతి జి.నరేష్, ద్వితీయ బహుమతి ఎస్ నవీన్ కుమార్, మహిళలలో ప్రథమ బహుమతి ప్రీతి మరియు ద్వితీయ బహుమతి శోభారాణి గెలుపొందడం జరిగింది. వీరిని అభినందించడానికి జిల్లా టీఎన్జీవో సెక్రటరీ కొణిదల శ్రీనివాస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ మరియు పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలను మరియు ఉద్యోగులను టీఎన్జీవో ఖమ్మం జిల్లా తరపున అభినందించారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం బ్యూరో,13 జూన్ (కెరటం న్యూస్):** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు. 2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నా మాటలను తప్పుగా అర్థం చేసుకున్నారు: నటి



**మూవీ న్యూస్,13 జూన్ (కెరటం న్యూస్):** క్యాస్టింగ్ కౌచ్‌ను ఉద్దేశించి గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారని 'దంగల్' నటి ఫాతిమా సనా షేక్ తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తాన్ని తాను తప్పు పట్టలేదని ఆమె అన్నారు. ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నా వ్యాఖ్యలను కొంతమంది తప్పుగా అర్థం చేసుకున్నారు. దక్షిణాది చిత్ర పరిశ్రమ మొత్తం క్యాస్టింగ్ కౌచ్ ఉంటుందని నేను చెప్పలేదు. ఆ పరిశ్రమలో నాకు ఎదురైన సంఘటనలను గురించి మాత్రమే చెప్పా. నా వ్యాఖ్యల చుట్టూ అనవసర రాద్ధాంతం జరిగింది. మహిళలకు ప్రతి పరిశ్రమలో ఇలాంటి సందర్భాలు ఎదురవుతూనే ఉంటాయి. నా వ్యాఖ్యలను ఎందుకు తప్పుగా అర్థం చేసుకున్నారో తెలియడం లేదు. నన్ను ఇబ్బందిపెట్టిన వ్యక్తి ఒక చిన్నస్థాయి క్యాస్టింగ్ ఏజెంట్ లేదా నిర్మాత అయి ఉండొచ్చు. అంతేకానీ, ఆ పరిశ్రమ మొత్తాన్ని నిందించడం నా ఉద్దేశం కాదు" అని ఆమె స్పష్టతనిచ్చారు.


**2015**లో విడుదలైన 'నువ్వు నేను ఒకటవుదాం' అనే తెలుగు సినిమా కోసం ఫాతిమా వర్క్ చేశారు. ఈ సినిమా తర్వాత ఆమె 'దంగల్'లో భాగమై గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె దక్షిణాదిలో వర్క్ చేయడంపై మాట్లాడారు. ఈ పరిశ్రమలో తనకు ఎదురైన చేదు అనుభవాలను బయటపెట్టారు. "దక్షిణాదిలో సినిమాలు చేస్తున్న రోజుల్లో ఒక క్యాస్టింగ్ ఏజెంట్ నాతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడు. సినిమా కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా అని అడిగాడు. అతడి మాటల్లోని ద్వంద్వార్థం మొదట నాకు అర్థం కాలేదు. పాత్ర కోసం ఎంతయినా కష్టపడతానని చెప్పా. కానీ, ఆ వ్యక్తి మాత్రం అదే మాటను పదేపదే అడిగాడు. దాంతో అతడి మాటల్లోని అర్థాన్ని గ్రహించా. హైదరాబాద్‌లో మరో సంఘటనను ఎదుర్కొన్నాను. అక్కడ కొంతమంది నిర్మాతలు హీరోయిన్స్‌తో క్యాస్టింగ్ కౌచ్ గురించి ఓపెన్‌గా మాట్లాడుతుంటారు" అని ఆమె చెప్పారు.

# కక్ష్య పూరిత రాజకీయాలకు తెరలేపిన కాంగ్రెస్

## కేటీఆర్ కు మళ్లీ నోటీసులపై స్పందించిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ బ్యూరో,13 జూన్ (కెరటం న్యూస్):** ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. బీఆర్?ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసు కోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు .హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ, కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.




# వెంకీ సినిమా ఖరారు



**మూవీ న్యూస్,13 జూన్ (కెరటం న్యూస్):** త్రివిక్రమ్ దర్శకత్వంలో... వెంకటేశ్ కథానాయకుడిగా తెరకెక్కనున్న సినిమా అధికారికంగా ఖరారైంది. నిర్మాత సూర్యదేవర నాగవంశీ గురువారం ఎక్స్‌లో ఈ సినిమాపై స్పష్టతనిచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై రూపొందనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలున్నాయి. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇది వరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. ప్రత్యేకమైన ఈ కలయికపై భారీ అంచనాలున్నాయి. జులైలో లేదా ఆగస్టులో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశము